క్లుప్తంగా

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా పల్నాటి వెంకట్‌రెడ్డి


నియామక పత్రం అందజేస్తున్న శ్రీధర్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్ : బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మాడుగులపల్లి మండలం గుర్రప్పగూడెం గ్రామానికి చెందిన డాక్టర్ పల్నాటి వెంకట్‌రెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. నల్లగొండలో వెంకట్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వెంకట్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ బాణావత్ రతన్‌సింగ్‌నాయక్ ఉన్నారు.

గిరిజన శక్తి మండల అధ్యక్షుడిగా నగేష్‌నాయక్


నియామక పత్రం అందజేస్తున్న మధునాయక్

మిర్యాలగూడ టౌన్ : గిరిజన శక్తి మండల అధ్యక్షుడిగా వాటర్ ట్యాంకుతండాకు చెందిన ధనావత్ నగేష్‌నాయక్, మండల ఉపాధ్యక్షుడిగా నవీన్‌నాయక్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేతావత్ మధునాయక్ బుధవారం మిర్యాలగూడలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు నగేష్‌నాయక్, ఉపాధ్యక్షుడు నవీన్‌నాయక్ మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోర్ర శరత్‌నాయక్, మధునాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నాగేందర్‌నాయక్, గణేష్‌నాయక్, రవినాయక్, రాజునాయక్, జానునాయక్ తదితరులున్నారు.

నేడు గంధం ఊరేగింపు

డిండి: గ్యార్మీ మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని మహబూబ్‌సుభానీ దర్గాకు ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో గురువారం గంధం ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు డిండి ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎం.డి రషీద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

డీసీఎంఎస్ చైర్మన్‌కు శుభాకాంక్షలు


స్వీట్లు తినిపిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

అడవిదేవులపల్లి : ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్‌గా ఎన్నికైనా దుర్గంపూడి నారాయణరెడ్డిని అడవిదేవులపల్లి ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్‌లు బుధవారం దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు. వారి వెంట బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనునాయక్, మండల రైతు సమితి అధ్యక్షుడు సూర్యానాయక్, బుజ్జిబాబు తదితరులున్నారు.

పశువులకు ముందస్తుగా టీకాలు వేయించాలి

పెద్దవూర: పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి పిట్టల చంద్రబాబు సూచించారు. బుధవారం మండలంలోని సంగారం గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. పశు వైద్య శిబిరంలో 50గేదెలు, ఆవులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించారు. దూడలకు నట్టల నివారణ మందులను తాపించారు. ఉచిత పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఊట్లపల్లి పశువైద్యాధికారి సాయి కార్తీక్, అనుముల క్లస్టర్ పశుగణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్ నడ్డి బాలరాజుయాదవ్, గోపాలమిత్ర గాలి లింగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా సతీష్



త్రిపురారం : మండలంలోని బెజ్జికల్ గ్రామానికి చెందిన దోమలపల్లి సతీష్ త్రిపురారం మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో నాగార్జునసాగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైవీర్ రెడ్డి దోమలపల్లి సతీష్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు రఘువీర్ రెడ్డి, బల్మూరి వెంకట్, మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

జోరందుకున్న నామినేషన్లు

- మిర్యాలగూడలో 12మంది, దేవరకొండలో ముగ్గురు, సాగర్‌లో ఐదుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు


ఎంసీపీఐయూ నుంచి నామినేషన్ వేస్తున్న గోపి


మిర్యాలగూడ : ఇండిపెండెంట్లుగా నామినేషన్ వేస్తున్న మహేశ్వరం చిరంజీవి, సందీప్



దేవరకొండ : రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న రమేష్‌బాబు


నిడమనూరులో విద్యార్థి రాజకీయ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న చిలుముల గోపి


అలయెన్స్ ఆఫ్ డెమోక్రసీ రిఫామ్స్ పార్టీ తరఫున నామినేషన్ వేస్తున్న అనిత, ఇండిపెండెంట్ సైదులు


స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ వేస్తున్న కామల్ల జనార్దన్, గవల్లపల్లి సుబ్రహ్మణ్యం

మిర్యాలగూడ : మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గాల్లో నామినేషన్లు జోరందుకున్నాయి. మిర్యాలగూడలో 12మంది, దేవరకొండలో ముగ్గురు, సాగర్‌లో ఐదుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. మిర్యాలగూడలో జన శంఖారావం పార్టీ నుంచి పబ్బతి అశోక్‌రెడ్డి, మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా(యునైటెడ్) నుంచి వస్కుల గోపి, యుగ తులసి పార్టీ నుంచి కర్నాటి రాజభార్గవ, అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా రాజశేఖర్, బహుజన ముక్తి పార్టీ నుంచి వజ్జగిరి పెద్దఅంజయ్య, స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్.అన్నపూర్ణ, మహేశ్వరం చిరంజీవి, ధనావత్ ఉషానాయక్, మల్లిడి వెంకట్‌రెడ్డి, పి.అనిల్, సందీప్, లావూరి సైదాలు నామినేషన్ పత్రాలను స్థానిక ఆర్‌ఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి చెన్నయ్యకు సమర్పించారు. కాగా, ఇప్పటి వరకు 23 నామినేషన్ దాఖలు కాగా అందులో ఇద్దరు మూడవ సెట్‌ను దాఖలు చేశారు. అంటే 21 మంది ఇప్పటి వరకు నామినేషన్ దాఖలు చేసినట్లు ఆర్‌ఓ చెన్నయ్య తెలిపారు.

ముగ్గురు అభ్యర్థులు.. నాలుగు నామినేషన్లు

దేవరకొండ: దేవరకొండ అసెంబ్లీ స్థానానికి బుధవారం ముగ్గురు అభ్యర్థులు నాలుగు నామినేషన్లు దాఖలు చేశారు. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ 2సెట్ల నామినేషన్ దాఖలు చేయగా తెలంగాణ రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి రమేష్‌బాబు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థి కేతావత్ వశ్య ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరాములు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ నేపథ్యంలో దేవరకొండ డీఎస్పీ గిరిబాబు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

సాగర్ అసెంబ్లీకి ఐదు..

నిడమనూరు: నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి బుధవారం ఐదు మంది నామినేషన్లు దాఖలు చేశారు. మంగళవారం నామినేషన్ వేసిన ఇద్దరూ చెరో సెట్ బుధవారం కూడా వేశారు. విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా నిడమనూరు మండలం వేంపాడ్ గ్రామానికి చెందిన చిలుముల గోపి, నిడమనూరు మండలం గగినేపల్లివారిగూడేనికి చెందిన సైదులు చిట్టిమల్ల (స్వతంత్ర), కర్మాన్‌ఘట్, సరూర్‌నగర్, రంగారెడ్డి జిల్లాకు చెందిన అనిత మసున (అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్ పార్టీ), గుర్రంపోడు మండలం బొల్లారం గ్రామానికి చెందిన కామల్ల జనార్దన్ (స్వతంత్ర), మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్‌కు చెందిన గవ్వల పల్లి సుబ్రహ్మణ్యం (స్వతంత్ర)లు నామినేషన్ పత్రాలు అందచేసినట్లు ఎన్నికల అధికారి శ్రీనివాస్ తెలిపారు.

సాగర్‌ను ఎంతో అభివృద్ధి చేశా

- మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి


సాగర్‌లో మాట్లాడుతున్న మాజీమంత్రి జానారెడ్డి

నాగార్జునసాగర్: సాగర్‌ను ఎంతో అభివృద్ధి చేశానని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పైలాన్‌కాలనీలో నందికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, ఆదాసు నాగరాణిలు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కాలనీని నిర్మాణం చేసింది తానేనని తెలిపారు. బుద్ధవనం సాగర్‌కు తెచ్చానని పేర్కొన్నారు. కార్యక్రమంలో జానారెడ్డి తనయుడు జయవీర్‌రెడ్డి, ఆదాసు విక్రం తదితరులు పాల్గొన్నారు.

మాదిగల అభివృద్ధిని పట్టించుకోని పార్టీలు

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మారపాక నరేందర్ మాదిగ


మాట్లాడుతున్న మారపాక నరేందర్ మాదిగ

హాలియా : మాదిగల అభివృద్ధికి రాజకీయ పార్టీలు పాటు పడతలేవని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మారపాక నరేందర్ మాదిగ అన్నారు. బుధవారం హాలియాలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో మాదిగ బిడ్డలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. అన్ని పార్టీలు మాదిలను మాదిగలను ఓటు బ్యాంకుగా వాడుకుని, అభివృద్ధి గురించి ఆలోచించే నాయకుడేలేడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో వివిధ పార్టీ అభ్యర్థుల గెలుపు, ఓటమికి మాదిగల ఓట్లే కారణం కావాలన్నారు. మాదిగలను చైతన్యం చేయడానికి త్వరలో హాలియాలో ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో నాయకులు మొండికత్తి అశోక్ బొజ్జ ఈసు మాదిగ, మహేందర్ మాదిగ, సైదులు మాదిగ, ఏలేష్ మాదిగ తదితరులు ఉన్నారు.

విశ్వరూప సభను విజయవంతం చేయాలి

దేవరకొండ: హైదరాబాద్‌లో ఈనెల 11న జరగనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్ పల్లెల సుధాకర్ పిలుపునిచ్చారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని వివేకానంద ఒకేషనల్ కళాశాలలో మహాసభ పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు.గ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు అంకూరి నాగరాజు, తలారి రాంబాబు,తదితరులున్నారు.

ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు


పెద్దఅడిశర్లపల్లిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఏవీరెడ్డి


గుర్రంపోడు మండలం నడికూడలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెద్దఅడిశర్లపల్లి : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఏవీరెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, పల్లె సత్యనారాయణ, ధర్మారెడ్డి, లింగయ్య, యాదగిరి, కొండల్, అరవింద్, కోటి, చిన్నా, గిరి పాల్గొన్నారు.

నడికూడలో..

గుర్రంపోడు : పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు బుధవారం రాత్రి నడికూడ గ్రామంలో జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎండీ సత్తార్, నాయకులు వడ్డగోని యాదగిరిగౌడ్, వడ్డగోని గంగాధర్ గౌడ్, శంకర్, కేశవులు, ఐతరాజు జానయ్య, ఎంపీటీసీ కల్యాణ్, టంగుటూరి సురేష్, రఘు, సాగర్, సైదులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీకి కార్యకర్తలే పునాది

- ఆంధ్రప్రదేశ్ సంఘటన మంత్రి మధుకర్ జీ


మిర్యాలగూడ : సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ సంఘటన మంత్రి మధుకర్ జీ

మిర్యాలగూడ టౌన్ : భారతీయ జనతా పార్టీకి కార్యకర్తలే పునాది అని ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ సంఘటన మంత్రి మధుకర్ జీ, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక బృంధావన్ గార్డెన్‌లో జరిగిన పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి వంద మందికి ఒక్కరు చొప్పున కన్వీనర్‌గా ఉండి కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ సైనికుడి లాగా పనిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీళ్లు, నిధులు, నియామకాలు అన్న సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చి విస్మరించారన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ బాణావత్ రతన్‌సింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి సాధినేని శ్రీనివాస్‌రావు, నాయకులు రేపాల పురుషోత్తంరెడ్డి, రమేష్, బంటు సైదులు, కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, సీతారాంరెడ్డి, దొండపాటి వెంకట్‌రెడ్డి, చిలుకూరి శ్యాం, సరితాశేఖర్, పెదమామ్ భరత్, బాషా జానకి రాంరెడ్డి, సజ్జల నాగిరెడ్డి, రామచంద్రారెడ్డి, మూల రాజీరెడ్డి, యాదగిరి, యాదమ్మ తదితరులున్నారు.

నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తాం

మిర్యాలగూడ అర్బన్: ద్విచక్ర వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా నడిపితే సీజ్ చేస్తామని ట్రాఫిక్ ఎస్ఐ బి.మోహన్ హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని పోలీస్ సిబ్బంది వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ సిబ్బందికి సూచనలు చేసి మాట్లాడారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. పోలీస్ శాఖ నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్ఐ మోహన్

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



వేములపల్లిలో వర్షాలకు నేలవాలిన వరిచేలను వేర్వేరుగా పరిశీలిస్తున్న కాంగ్రెస్, సీపీఎం నాయకులు

వేములపల్లి : అకాల వర్షానికి పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న వరిపంటను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. అకాల వర్షానికి దెబ్బతిన్న వరిపంటలను వెంటనే వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. అదేవిధంగా రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసి మద్దతు ధర అందించాలన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, నాయకులు తలకొప్పుల సైదులు, సత్తిరెడ్డి, బొంగర్ల వినోద్, నగేష్, గిరి పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి : వైస్ ఎంపీపీ గోవర్ధని

అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని కోరారు. బుధవారం సీపీఎం నాయకులతో కలిసి ఆమె వర్షానికి వాలిపోయిన పంటలను పరిశీలించి మాట్లాడారు. అకాల వర్షానికి పంటలు దెబ్బతినడంతో పెట్టుబడులు కూడా వెళ్లే పరిస్థితి లేదన్నారు. వెంటనే ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పతాని శ్రీను, కోడిరెక్క వెంకన్న, రాధిక, సంపత్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

దేవరకొండ: ఉచిత వైద్య శిబిరాలను రిటైర్డ్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి అంకం చంద్రమౌళి కోరారు. బుధవారం పట్టణంలోని ఆ సంఘం భవనంలో హైదరాబాద్‌కు చెందిన మహాలక్ష్మి కంటి వైద్యశాల వైద్యులు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వైద్య శిబిరంలో మొత్తం 40మంది రిటైర్డ్ ఉద్యోగులు కంటి పరీక్షలు చేయించుకోగా నలుగురికి ఆపరేషన్ అవసరమున్నట్లు వైద్యులు గుర్తించారని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజు, జ్యోతి, వసంత, సంఘం సభ్యులు పంగునూరి లింగయ్య, ముశిని వీరయ్య, వనం బుచ్చయ్య, నారాయణరెడ్డి, గుమ్మడవెల్లి కోటయ్య, దామోదర్ రెడ్డి, తదితరులున్నారు.

కల్యాణ కానుక అందజేత

వేములపల్లి: మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన చిట్యాల జానయ్యపద్మ దంపతుల కుమార్తె అమూల్య వివాహం సందర్భంగా శ్రీరామ కల్యాణ కానుకను ఎంపీటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సందనబోయిన చంద్రయ్య, ఉపసర్పంచ్ తరి సైదులు, నాయకులు జిన్న రవీదర్‌రెడ్డి, రావుల శ్రీను, దొంతిరెడ్డి నర్సిరెడ్డి, పిట్టల శ్రీను, సైదులు పాల్గొన్నారు.

నేడు నామినేషన్ వేయనున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు

నిడమనూరు: నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి గురువారం ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి భగత్, బీజేపీ అభ్యర్థి నివేదిత నామినేషన్లు దాఖలు చేయనున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఒకే రోజు నామినేషన్ వేయనుండడంతో పోలీసులు మండల కేంద్రంలో బందోబస్తు చర్యలు తీసుకుంటున్నారు.

జానారెడ్డి సైతం..

పోటీలో ఉండడం లేదని చెప్పిన మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సైతం నామినేషన్ వేయనున్నట్లు తెలిసింది. తన తనయుడు కుందూరు జైవీర్‌రెడ్డికి మద్దతుగా నామినేషన్ వేయనున్నట్లు సమాచారం.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏడీఏ

చింతపల్లి : గ్రామాల్లోని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ శ్రీలక్ష్మి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు. రైతులు 17శాతం తేమ ఉండే విధంగా, తాళ్లు లేకుండా నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.2203 అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వర్షాల దృష్ట్యా సెంటర్‌లో ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఆమె ఏఈఓ నర్సింహ, పీఏసీఎస్ సీఈఓ రాజశేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఆదరించాలి


మాట్లాడుతున్న కంబాలపల్లి ఆనంద్

పెద్దఅడిశర్లపల్లి : బీజేపీ దాని మిత్ర పక్షాలను తిరస్కరించి లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఆదరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు. బుధవారం పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు పరోక్షంగా బీజేపీకి సహకరిస్తున్నాయని అందుకే మద్యం కుంభకోణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయలేదని ఆరోపించారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి పెరికె విజయ్‌కుమార్, రాజశేఖర్, దేవయ్య ఉన్నారు.

జానారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

వేములపల్లి : మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే సంహించమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు హెచ్చరించారు. బుధవారం వారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న పల్లా వెంకన్నను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.

ఆదాయంపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి


పార్టీలో చేరిన వారితో కంకణాల శ్రీధర్‌రెడ్డి

త్రిపురారం : సీఎం కేసీఆర్‌కు మద్యం దుకాణాలపై వస్తున్న ఆదాయంపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన కిలారి శ్రీను ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు, కిలారి సైదులు, దామెర సంతోష్, ధనావత్ గోవింద్ నాయక్, సామర్థ్యపు నర్సింహ, లోకేష్, మేకల రామకృష్ణ, గండికోట గోపి, లచ్చు నాయక్, నగేష్, లింగయ్య యాదవ్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

గులాబీ పార్టీలో చేరిన 50 కుటుంబాలు


గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

పెద్దవూర: మండలంలోని పులిచర్ల, నాయినివానికుంట గ్రామాలకు చెందిన 50 కుటుంబాలకు పైగా బుధవారం జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, దేవసాని శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రికార్ చైర్మన్ రాంచందర్‌నాయక్‌ల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి పార్టీ కండువాలను కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బొడ్డుపల్లి ఆంజనేయులు, వెంకటయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కడారి అంజయ్య, చెన్ను సుందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అంతయ్య, నాయకులు గోన విష్ణువర్ధన్‌రావు, జటావత్ రవినాయక్, గజ్జెల లింగారెడ్డి, కర్నాటి మునిరెడ్డి, కర్ణ బ్రహ్మారెడ్డి, నరేందర్‌రెడ్డి, నడ్డి లింగయ్య, దేవసాని శ్రీనివాస్‌రెడ్డి, బషీర్, మెండె సైదులు, వెంకట్‌రెడ్డి, రామలింగయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి..


కాంగ్రెస్‌లో చేరిన వారితో జైవీర్‌రెడ్డి తదితరులు

త్రిపురారం : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జైవీర్‌రెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి జైవీర్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో రాజేంద్ర నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బుడితండాలో 50 కుటుంబాలు, అంజనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పాల్తీ తండాలో 20 కుటుంబాలు, బెజ్జికల్‌లో 5 కుటుంబాలు, త్రిపురారంలో 5 కుటుంబాలు ఉన్నాయి. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బిట్టు రవి కుమార్, వైస్ ఎంపీపీ మట్టయ్య, అనుముల వెంకట్ రెడ్డి, పీబీ రవి, గట్టు యాదగిరి, అనుముల నర్సి రెడ్డి, ఆలంపల్లి జానయ్య, పద్మ, పాండు నాయక్, వీరయ్య, ఎల్లయ్య, జవహర్‌లాల్ నాయక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక


పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

చింతపల్లి : మండల పరిధిలోని కుర్మేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేతావత్ బీల్యానాయక్, కంకణాల వెంకట్‌రెడ్డి, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, కిష్టారెడ్డి, శ్రీశైలంగౌడ్, వెంకటేశ్ పాల్గొన్నారు.